పాఠశాల భవన నిర్మాణానికి వితరణ

ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎమ్‌కు చెక్కు అందిస్తున్న దాత

ప్రజాశక్తి- నారాయణవనం: మండలంలోని పాలమంగళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం నిర్మిస్తున్న భవన నిర్మాణం కోసం పాలమంగళంకు చెందిన దాత మేరవ కుటుంబీకులు గురువారం విరాళం అందించారు. తమ కుటుంబ సభ్యులలో పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు తమ వంతుగా విరాళాన్ని గురువారం లక్షా మూడు వేల రూపాయల చెక్కును ప్రధానోపాధ్యాయులు మనోహరికి అందించారు. పాఠశాలలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మేరవ జయప్రకాశ్, మేరవ హరి ప్రసాద్, నిరంజన్, దిలీప్, వినోద్, లోహిత, నరసింహులు, లక్ష్మి పాల్గొని విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' క్రీడల కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కొత్తపాలెం గ్రామ పంచాయతీలో 'ఆడుదాం ఆంధ్ర'ను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సుబ్బరత్నమ్మ హరిప్రసాద్ పోటీదారులకు క్రీడల కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుబ్బరత్నమ్మ భర్త హరి ప్రసాద్ మాట్లాడుతూ కార్యక్రమం పంచాయతీ పరిధిలోనే కాకుండా మండల స్థాయిలో జరిగే పోటీలలో గ్రామ యూత్ పాల్గొని రాష్ట్ర స్థాయికి చేరుకోవాలని దానికి కావలసిన సహాయ సహకారాలు అందించేందుకు మన జగనన్న ప్రభుత్వం ముందుంటుందని అందుకు అవసరమైన సమయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, వాలంటీరులు, ఆటగాళ్లు పాల్గొన్నారు.

విజయ్ కాంత్ మృతి బాధాకరం: భానుప్రకాష్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: తమిళ సినీ హీరో, డీఎండీకే అధినేత విజయ్ కాంత్ మృతి బాధాకరమని నగరి నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ గాలి భాను ప్రకాష్ ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నాళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విజయ్ కాంత్ అకాల మరణం ఒక్క కోలీవుడ్ కే కాదని యావత్ భారతీయ సినీ పరిశ్రమకు తీరనిలోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: ఈ నెల 27వ తేదీ నుండి జనవరి 2024 వరకు జరిగే ఈ కుష్టు వ్యాధి లక్షణాలు, అనుమానిత నిర్ధారణలో భాగంగా ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటికి వెళ్లి వారిని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దివాకర్ వద్దకు పంపితే వైద్యాధికారి ఆ వ్యక్తులను పరిశీలించి కుష్టు వ్యాధిగా గుర్తిస్తే వారికి ఆరు నెలల పాటు ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి దివాకర్, హెల్త్ ఆఫీసర్ డివిడ్ వెంకటేశ్వర్లు, లక్ష్మీపురం యూనిట్ సెంటర్లను పరిశీలించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: కుష్టు వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి ప్రాథమిక దశలోనే చికిత్స అందించేందుకు దొరవారిసత్రం మండలంలో రెండవ రోజు గృహ దర్శనాల ద్వారా సర్వే తీరుపై డిప్యూటీ అరుణ సులోచన ఆధ్వర్యంలో నిర్వహించారు. డిపిఎమ్ఓ రాజేంద్రప్రసాద్ గురువారం దొరవారిసత్రం పిహెచ్సి పరిధిలోని ఏ కొత్త గిరిజన కాలనీలో ఆకస్మిక తనిఖీ చేశారు. సర్వే గృహాలను డివిటివో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ విజిటర్ మైథిలి, ఎంఎల్‌హెచ్ పి మౌనిక, ఏఎన్ఎం శ్రావణి, ఆశా కార్యకర్త అన్నపూర్ణ పాల్గొన్నారు.

'భూ హక్కు చట్టాన్ని రద్దుచేయాలి'

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి: సామాన్య రైతుల నడ్డి విరిచేలా ఉన్న భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలంటూ శ్రీకాళహస్తి న్యాయవాదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూ హక్కు చట్టాన్ని వ్యతిరేకిస్తూ న్యాయవాదులు గురువారం స్థానిక కోర్టు నుండి శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం వరకు, అక్కడి నుండి రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. భూ హక్కు చట్టం ద్వారా సామాన్య ప్రజలు తమ భూమిపై హక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని, తమ సొంత భూమిని నిరూపించుకోవాలంటే హైకోర్టుకు వెళ్లక తప్పదని వాపోయారు. వెంటనే ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు.

ప్రజా ప్రతినిధులు కలిసి పనిచేద్దాం: కెఎస్ఆర్

ప్రజాశక్తి -వెంకటగిరి : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో వెంకటగిరి నియోజకవర్గ వైసిపి కన్వీనర్ నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి నేతృత్వంలో 'జగనన్న కలిసి పనిచేద్దాం.. అపోహలు వీడాలి..' అంటూ నేదురుమల్లి బంగ్లాలో వైసిపి మండల కన్వీనర్ కలిదిండి శ్రీనివాసులు రెడ్డి కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో మండలంలోని 20 పంచాయతీల సర్పంచులతో ఆయన కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. వెంకటగిరి మండలంలో వైసిపీ జెండాతో గెలిచిన ప్రతి ప్రజా ప్రతినిధి సమన్వయంతో పనిచేయాలన్నారు. అందరం నేదురుమల్లి కుటుంబ సభ్యులమని రాజకీయ ఓనమాలు నేదురుమల్లి బంగ్లాలో నేర్చుకున్నామని, రామ్‌కుమార్ వెంకటగిరి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, ఏ చిన్న పొరపాట్లు ఉన్నా అందరం కలిసి సమీక్షించుకొని చర్చించుకొని పరిష్కరించుకొని కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ ఇరి పెంచలయ్య, పారువోలు సిన్గెంట్ ఎంపీటీసీ పుట్లూరు శ్రీదేవి, లాలాపేట సొసైటీ అధ్యక్షులు భాస్కర్, మాజీ ఎంపీపీ దట్టం సుబ్బయ్య, సర్పంచులు, వైసీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుల రసీదుల పంపిణీ

ప్రజాశక్తి -రేణిగుంట: రేణిగుంట మండలంలోని కరకంబాడి పంచాయతీ దొడ్డిమిట్టలో ఎమ్మెల్యే కుమార్తె పవిత్ర రెడ్డి బుధవారం ఇంటి పన్నుల రసీదులు పంపిణీ చేశారు. ఆమెకు కరకంబాడి పంచాయతీ సర్పంచ్ ఈశ్వరమ్మ ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దొడ్డిమిట్ట బీసి కాలనీలో గత 30 సంవత్సరాలుగా 149 కుటుంబాలు నివసిస్తున్నాయని, వారికి ఇచ్చిన మాట ప్రకారం ఇంటి పన్నుల రసీదులు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి సంధ్య, ఎంపిటీసీలు విష్ణు చిరంజీవి, ఎంపీటీసీలు శ్రావణి, కన్యయ్య, పంచాయతీ కార్యదర్శి హుస్సేన్ ఖాన్, వార్డ్ మెంబర్లు సుబ్రమణ్యం, పార్థసారథి, చంద్రమౌళి, సుబ్రమణ్యం, సచివాలయ కన్వీనర్లు పిడి బాబు, శివ కుమార్, తులసిరామ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం

ప్రజాశక్తి - బాలాయపల్లి : రిలయన్స్ ఫౌండేషన్, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మన్నూరు గ్రామంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్రెలు, మేకలకు 310, ఆవులు గేదెలకు 35, దూడలు 20లకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. గొర్రెలకు నోటి పుండ్లు, నీలి నాలుక, జనరల్ పరీక్షలు చేసి వైద్యం అందించారు. ఆవులు, గేదెలకు సూది పరీక్షలు నిర్వహించారు. అనంతరం రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి, సుధీర్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ సపోర్టర్ వెంకటరమణ, ఏహెచ్ఏ వంశీ, రైతులు పాల్గొన్నారు.

ఈయూఎస్ఏతో మహిళ వర్సిటీ అవగాహన ఒప్పందం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళ విశ్వ విద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఈయూ ఎస్ఏఐ, హైదరాబాద్ సంస్థతో పలు అంశాలపై అవగాహన ఒప్పందంపై విసి ప్రొఫెసర్ డి భారతి, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. సారా సరోజిని సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ రజనీ ఈయూ ఎస్ఏఐ సంస్థ హెడ్ ఎస్ శివకుమార్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందంలో వివిధ అంశాలపై రెండు సంస్థల విద్యార్థులు పరిశోధన, క్రీడల అంశాలపై చర్చించినట్లు వెల్లడించారు.

సమస్యలు పట్టవా?

- మున్సిపల్ కార్మికుల వినూత్న నిరసన
- నేటి నుండి నిరవధిక సమ్మె

నాయుడుపేటలో

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : 'మా న్యాయమైన సమస్యలు పరిష్కారానికి ఆలకించరా..?' అని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నాలుగున్నర సంవత్సరాలు దాటిపోతున్నా అమలు చేయకపోవడంతో చెవిలో పూలు పెట్టుకొని కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో శుక్రవారం నుండి వాటర్ సప్లై సిబ్బంది, ఎలక్ట్రికల్స్ సిబ్బంది, నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నారని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నుండి కరెంటు, నీళ్లు, బంద్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతిరోజు మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది తమ ప్రాణాలకు తెగించి ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారని ఇది నాయకులు, అధికారులు అర్థం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ వాళ్ల శిబిరంవద్ద నుండి వచ్చి మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు పూర్తి మద్దతు తెలిపారు. ప్రభుత్వం వెంటనే వారి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధ రాష్ట్ర కమిటీ సభ్యులు బి గోపీనాథ్, రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్ సిఐటియు పట్టణ అధ్యక్షులు బివిరమణయ్య, కార్యదర్శి యస్ సురేష్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు, బి రమేష్, డి కోటేశ్వరరావు, శ్రామిక మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, బి ప్రభావతి, యం సంపూర్ణమ్మ, అధ్యక్షురాలు ఏ ఇంద్రావతి, సెక్టార్ లీడర్లు మని కుమారి, లక్ష్మి, మున్సిపల్ సంఘం కమిటీ సభ్యులు, ప్రసాదు, సుబ్రహ్మణ్యం, రాజు, మణి పాల్గొన్నారు.

నాయుడుపేట: మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. నాయుడుపేట లోని మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు చేపట్టిన సమ్మెకు సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్ఛార్జి నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొని కార్మికులకు మద్దతు పలికారు. ఆయన మాట్లాడుతూ కార్మికులకు అండగా ఉంటామని వారు చేస్తున్న పోరాటంలో తాము కూడా భాగస్వాములు అవుతామని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులపై నిర్బంధం జరుగుతుందని బెదిరింపులకు అక్రమ కేసులకు పాల్పడుతున్నారని తెలిపారు. టిడిపి అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం సమ్మె చేస్తున్న కార్మికులతో చర్చించి పరిష్కారం చేయకుండా సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదని హెచ్చరించారు. టిడిపి పట్టణ అధ్యక్షులు కృష్ణారెడ్డి గంగా ప్రసాద్, నాసరా సుబ్బారావు, తిరుపతి జిల్లా తెలుగు యువత కార్యదర్శి అధరాసం సుధీర్, గూడూరు సుధీర్ రెడ్డి, టీఎన్ఎస్ సెల్ పట్టణ అధ్యక్షులు కాశీ నాగరాజు, మరి కొంతమంది టిడిపి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

గూడూరులో సమ్మె చేపట్టిన మున్సిపల్ పారిశుధ్య కార్మికులు

మృతి చెందిన భవన నిర్మాణ కార్మికులు నరసింహులు, నారాయణ

గోడ కూలి ఇద్దరి భవన నిర్మాణ కార్మికుల మృతి

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం): శిథిలావస్థకు చేరిన గోడకూలి ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు మృతి చెందిన సంఘటన తిరుపతి నగర పరిధిలోని మంచాల వీధి సమీపంలో చోటుచేసుకుంది. భవన నిర్మాణ కార్మిక నాయకుడు సుబ్బు యాదవ్ కథనం మేరకు గురువారం ఉదయం మంచాల వీధికి సమీపంలోని రాజన్న పార్కు వెనుక వైపు శిథిలావస్థకు చేరిన ఇంటిని కూల్చివేయడానికి మున్సిపల్ కార్యాలయం సమీపంలోని సెంట్రల్ పార్కు వద్ద కూలీలను మాట్లాడుకుని తీసుకెళ్లారు. ఇంటి పైకప్పును ఉన్న రేకులను తొలగించి గోడలను కూల్చే క్రమంలో గోడ ఒక్కసారిగా ముగ్గురు కార్మికులపై పడడంతో సంఘటనా స్థలంలోనే భవన నిర్మాణ కార్మికులు నారాయణ, నరసింహులు అక్కడికక్కడే మృతి చెందగా మరో కార్మికుడు ఖాదర్ బాష తీవ్ర గాయాల పాలయ్యాడు. సంఘటన స్థలం నుండి మృతదేహాలను రుయా ఆసుపత్రికి తరలించి, తీవ్ర గాయాల పాలైన ఖాదర్ బాషకు చికిత్స అందిస్తున్నారు. సంఘటన స్థలాన్ని వెస్ట్ పోలీసులు పరిశీలించి కేసుదర్యాప్తు చేస్తున్నారు.

మాత శిశు మరణాల నివారణకు అన్ని చర్యలూ చేపట్టాలి

ఆరోగ్య అధికారులకు జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల ఆదేశం

ప్రజాశక్తి -దొరవారిసత్రం: ఏ మహిళా ప్రసవ సమయంలో మరణించ కూడదని, శిశు మరణాల నివారణకు అన్ని చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ లక్ష్యాన్ని నిజం చేయాలంటే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రణాళికాపరంగా విధులతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తిరుపతి జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు ఆదేశించారు. గురువారం దొరవారి సత్రం మండలంలోని కొత్తపల్లి వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ లో జరుగుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలు, మాతా శిశు సేవలు, రక్తహీనతకు గురవుతున్న గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు గురించి జిల్లా స్టాటిస్టికల్ అధికారి నాగేంద్రబాబు, డిపిహెచ్ఎన్ఓ బేబీ రాణిలు కొత్తపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్ ని సందర్శించి ఆ పరిధిలో జరిగిన గర్భవతుల నమోదు నుండి ప్రసవం వరకు వైద్య సిబ్బంది వారికి అందించిన సేవలు, తీసుకున్న జాగ్రత్తలు గురించి పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. గర్భిణులను

వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

ప్రత్యక్షంగా ప్రశ్నిస్తూ, ఐరన్ మాత్రలు ఎన్ని ఇచ్చారు? క్యాల్షియం మాత్రలు ఇచ్చారా లేదా? ఇచ్చారా? లేదా.. ప్రతి మాసంలో పిహెచ్సికి తీసుకువెళ్లి అన్ని పరీక్షలు చేయిస్తున్నారా?' అని ఆరా తీశారు. పిల్లలకు సరైన సమయంలో అందవలసిన టీకాలు వేస్తున్నారా ? లేదా..' అనే దానిపై ఆరోగ్య సిబ్బంది పలు రికార్డులతో పాటు, గర్భిణీకిచ్చిన ఎన్సిపి కార్డు ఆన్‌లైను చేసిన రిపోర్టుకు తేడా పరిశీలించారు. ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎం ఇద్దరి రికార్డు ఒకేలా ఉండాలని, తేడాలు ఉండ కూడదని సూచించారు. ప్రధానంగా బరువు తక్కువ పిల్లలు పుట్టకుండా ఉండాలంటే గర్భం దాల్చినప్పటి నుంచి సమ పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకుంటూ రక్త వృద్ధి కోసం అవసరాలు అధికంగా సేవించాలని గర్భవతులకు సూచించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో రక్తహీనత కలిగిన పిల్లలను పరిశీలించి వారిలో ఉండే రక్త శాతాన్ని హిమోగ్లోబిన్ పరీక్ష ద్వారా గుర్తించారు ప్రతి గురువారం తప్పక ఐరన్ మాత్ర వేయాలని హెచ్ఎం కి సూచించారు. మాతా శిశు మరణాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొరవారిసత్రం పిహెచ్చి మెడికల్ ఆఫీసర్స్ వి చైతన్య, ఎ చంద్రకళ, సి హెచ్ ఓ సంపూర్ణమ్మ, పిహెచ్ఎన్ పద్మావతి, హెచ్ ఎస్ గోపి కిరణ్, ఎం ఎల్ హెచ్ పి రాజేశ్వరి, సచివాలయ ఏఎన్ఎం సురేఖ, ఆశ కార్యకర్తలు హాజరయ్యారు.

ఆర్‌టిసి ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయాలి: సిఐటియూ

ఆర్‌టిసి ఒప్పంద కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న సిఐటియు నాయకులు తులసీరామ్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఏపీఎస్ ఆర్టీసీ ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు రాష్ట్ర నాయకులు తులసీ రామ్ డిమాండ్ చేశారు. గురువారం గూడూరు పట్టణం లోని ఆర్టీసి డిపోను సందర్శించి పనిచేసే కార్మికులను కలిసి వారి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి కార్మికుల సమస్యలపై అధ్యయనం చేస్తున్నామని, వారి సమస్యల పరిష్కారానికి పోరాడుతామన్నారు. గూడూరు డిపోలో ఖాళీగా వున్న డ్రైవర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డు ఇవ్వాలని, కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్ ను అమలు చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆయన వెంట సిఐటియు పట్టణ కార్యదర్శి సురేష్, నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఆదిమూలం

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఆదిమూలం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం జగనన్న ఎమ్మెల్యేని ఆప్యాయంగా పలకరిస్తూ సత్యవేడు నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అంతా మంచే జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడించారు. అనంతరం మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

మహిళా విశ్వవిద్యాలయంలో జాతీయ సెమినార్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన విభాగం, న్యాయ శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో జాతీయ మహిళా కమిషన్ మంజూరు చేసిన హెల్త్ అండ్ వేల్ బీయింగ్ ఆఫ్ విమెన్ యూనివర్సల్ అజెండా ఆఫ్ 2030 అనే అంశం పై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు కన్వీనర్లు డాక్టర్ నీరజ, డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, డాక్టర్ శ్రీరజని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలకు సంబంధించిన ఆరోగ్యం, వెల్ బీయింగ్ అంశంపై సదస్సులో వక్తలు, పరిశోధకులు ప్రసంగించనున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా వర్సిటీ ఉప కులపతి ఆచార్య డి భారతి, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ రజిని హాజరవుతున్నట్లు వివరించారు.

ఇంటి పట్టాల ప్రొసీడింగ్స్‌పై జగన్ బొమ్మ తొలగించాలి: సుగుణమ్మ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి తిరుమల శ్రీవారి పట్ల భక్తి విశ్వాసాలు లేవని, టీటీడీ నిధులతో టీటీడీ ఉద్యోగులకు ఇచ్చే ఇంటి పట్టాల ప్రొసీడింగ్స్ కాగితాలపై నవరత్నాలతో కూడిన జగన్ బొమ్మను ముద్రించి ఇవ్వడం సరికాదని వెంటనే తొలగించాలని మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ పేర్కొన్నారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టాక తిరుమల ప్రతిష్టను దిగజార్చడానికి అనేక కార్య క్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. వారి స్వార్థ ప్రయోజనాల కోసమే రెండువేల కోట్లు ఇంజనీరింగ్ పనులను మొదలుపెట్టారని, అందులో 10 శాతం కమిషన్ పుచ్చు కున్నారని ఆరోపించారు. ఉద్యోగస్తులకు ఇచ్చే ఇంటి పట్టాల ప్రొసీడింగులపై జగన్మోహన్ రెడ్డి బొమ్మను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దంపూర్ భాస్కర్ యాదవ్, బుల్లెట్ రమణ, మునికృష్ణ, మునిశేఖర్ రాయల్ పాల్గొన్నారు.

వైసీపీలో భారీ చేరికలు

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: స్థానిక జంగావాండ్లపల్లి పంచాయతీ పరిధిలోని కురవపల్లికి చెందిన టీడీపీ సానుభూతి పరులు గురువారం డిసిఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి ఆధ్వర్యంలో తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కురవపల్లిలో పన్నెండు కుటుంబాలు వైసీపీ లో చేరడంతో గ్రామం మొత్తం వైసీపీకి సానుకూలంగా మారింది. పార్టీలో చేరిన వారిలో వెంకట్రాము, మనోహర, ఆనంద, శంకరయ్య, నాగ రాజమ్మ, రామచంద్రయ్య, సుబ్రమణ్యం, చంద్రయ్య, వెంకట్రామయ్య, రామచంద్రయ్య, నాగరాజ, ఆవుల కృష్ణమ్మ ఉన్నారు.

బాల్య వివాహాలు సమాజ పురోగతికి ప్రతి బంధకం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: బాల్య వివాహాలు సమాజ పురోగతికి ప్రతిబంధకమని ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం ప్రగతి సంస్థ, జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన నిర్వహించారు. ప్రగతి డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ బాల్య వివాహం అంశం మన దేశంలో లోతుగా ఉన్న పురాతన సమస్య అన్నారు. దేశ వ్యాప్తంగా కౌమార బాలికల జీవితాలపై ఇది తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని వాపోయారు. బాల్య వివాహాలు, బాలల హక్కులను ఉల్లంఘించడమే కాక, మొత్తం సమాజం పురోగతికి, అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ నడుం కట్టాలని పిలుపునిచ్చారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జయలక్ష్మి, వన్ టౌన్ సిఐ అంజూ యాదవ్, సీడీపీఓలు శాంతిదుర్గ, కృష్ణమంజరి పాల్గొన్నారు.

చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం

చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభిస్తున్న టిటిడి చైర్మన్ కరుణాకర్‌రెడ్డి

ప్రజాశక్తి తిరుపతి సిటీ: లేపాక్షి హ్యాండ్ క్రాఫ్ట్ ఎంపోరియం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రారంభించారు. స్థానిక డిబిఆర్ రోడ్ లోని డిపిఆర్ కన్వెన్షన్ హాల్లో గురువారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలనతో చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడుతూ చేనేత కళాకారులు ప్రోత్సహించేందుకు, ఇలాంటి ప్రదర్శనను ప్రజలు సందర్శించి కొనుగోలు చేసి ప్రోత్సహించాలని సూచించారు. ఈ ప్రదర్శనలో పోచంపల్లి, వెంకటగిరి, బెనారస్, కంచి, గుజరాత్ పంజాబీ కొలకత్తా ప్రాంతాల చెందిన వస్త్రాలతో పాటు కొయ్య బొమ్మలు, ఇతరత్రా ఆభరణాలు, మహిళలను పురుషులను పిల్లల్ని వృద్ధులను అందర్నీ ఆకర్షించే వస్తువులు ఈ ప్రదర్శనలో ఉంచామన్నారు. ఈనెల 28వ తేదీ నుంచి జనవరి 12వ తేదీ వరకు ఈ ప్రదర్శన ఉంటుందని, ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉండే ప్రదర్శనలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి హ్యాండీక్రాఫ్ట్ ఎంపోరియం మేనేజర్ వెంకటేశం, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

పటిష్టమైన నిఘా ఉండాలి

ఈవీఎం గొడౌన్ తనిఖీలో కలెక్టర్

ఈవీఎంల గొడౌన్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- రేణిగుంట: జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరి చిన గోదాము వద్ద నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి కే వెంకట రమణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నిక ల కమిషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గొడౌన్ లో భద్ర పరిచిన ఈవీఎం గోదామును గురువారం వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాములో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీఎం యంత్రాలకు కల్పించిన భద్రత పట్ల రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవిఎం గొడౌన్ ఇన్‌ఛార్జి ఎస్డిసి కోదండ రామిరెడ్డి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ చంద్ర శేఖర్, టిడిపి మనోహరాచారి, వైసిపి చంద్ర శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ ప్రతినిధి రవి పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- నారాయణవనం: మండ లంలో నూతనం గా నిర్మితమైన నారాయ ణ వనం-3 సచివాల య పరిధిలో ఆర్‌బికె నూతన భవనం శిలా ఫలకంను జడ్‌పి ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దివాకర్ రెడ్డి, మండల కన్వీనర్ సొరకాయలు, వ్యవసాయ శాఖ అధికారి సుభాషిణి, ఎంపీడీవో కృష్ణమూర్తి, ఎమ్మార్వో ప్రమీల, ఏవో గుణశేఖర్, ఏపీవో మమత, మండల స్థాయి అధికారులు సర్పం చ్ శారద గణేష్, ఈఓ షణ్ముఖం, వైసిపి కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ఉమ్మడి స్థలం కబ్జాకు యత్నిస్తున్నారు..!

బాధితుల ఆవేదన

స్థలంలో రికార్డులను చూపుతున్న బాధితులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తాము నలుగురు వ్యక్తులు ఉమ్మడిగా కొన్న స్థలాన్ని రాజకీయ అండదండలతో కబ్జా చేయాలని చూస్తున్నారని బాధితులు మీడియా ముందు వాపోయారు. మంగళం-శెట్టిపల్లి మార్గంలో భూ బాధితులు గురువారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థల భాగస్వామి వెంకటస్వామి నాయుడు మాట్లాడుతూ 1986లో తిరుమల నాగమ్మ నుండి మంగళం గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వే నంబర్లు 108/9, 108/10లో గల ఎకరా మూడు సెంట్లు భూమిని కె. దామోదర్ నాయుడు, పి. శంకర నాయుడు, పి. రాజేంద్ర నాయుడు, కె. ఆనందమ్మ కలిసి కొనుగోలు చేశామన్నారు. అప్పటినుండి తమ స్వాధీన అనుభవంలో ఉన్న సదరు భూమిపై పులిచెర్ల మాజీ జడ్పిటిసి అశోక్, అతని బావమరిది అశోక్ లు కన్నేసి దౌర్జన్యంగా స్థలంలోకి ప్రవేశించే నిర్మాణాలు చేపట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ స్థలానికి సంబంధించి రోడ్డు భూ సేకరణలో భాగంగా 34 సెంట్లు స్థలాన్ని కోల్పోయామని, ఇందుకు పరిహారం కూడా అందిందన్నారు. దీనిపై కలెక్టర్ కు, జిల్లా ఎస్పీకి స్పందన ద్వారా అర్జీలు ఇచ్చారన్నారు. కానీ ఇంతవరకు ఎవరు చర్యలు తీసుకోకపోవడంతో కబ్జా చేయడానికి యత్నిస్తున్న వారు స్థలంలోకి వస్తున్నారని ప్రస్తుతం తమకు సంబంధించిన ఈ భూమిలో ప్రహరీ గోడల నిర్మాణం చేయడానికి సన్నాహాలు చేసుకుంటుంటే వారు అడ్డు తగులుతున్నారని, ఉన్నతాధికారులైన స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో స్థల భాగస్వామ్యులు దామోదర్ నాయుడు, అనందమ్మ కుమారుడు అశోక్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: TIRUPATI
O.S. NO. 33 OF 2017

Puttur Murali Vasu @ Vasu .....Plaintiff
Vs
1. P. Kesavachari & 19 others ....Defendants

Summons to Defendant No.9

9. P.R. Babu,
S/o late P. Ramachandra Achary,
residing at D.No.22-12-395
Sapthagiri Nagar,
Settipalle Panchayat, Tirupati.

Whereas the plaintiffs has instituted a suit against you, you are here by summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer all such questions on the date 29-01-2024 at 10.30 am, in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defense. Take summons that in default of your appearance on the day above mentioned, the suit will be heard and determined in your absence.

M. RAVI KUMAR,
Advocate Tirupati.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: TIRUPATI
O.S. NO. 33 OF 2017

Puttur Murali Vasu @ Vasu .....Plaintiff
Vs
1. P. Kesavachari & 19 others ....Defendants

Summons to Defendant No.10

10. P.R. Murali,
S/o late P. Kesavachary,
residing at Oldpet,
Panapakam Village & Post,
Chandragiri.

Whereas the plaintiffs has instituted a suit against you, you are here by summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer all such questions on the date 29-01-2024 at 10.30 am, in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defense. Take summons that in default of your appearance on the day above mentioned, the suit will be heard and determined in your absence.

M. RAVI KUMAR,
Advocate Tirupati.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: TIRUPATI
O.S. NO. 33 OF 2017

Puttur Murali Vasu @ Vasu .....Plaintiff
Vs
1. P. Kesavachari & 19 others ....Defendants

Summons to Defendant No.11

11. P.R. Bhaskar,
S/o late P.R. Kesavachary,
residing at Oldpet,
Panapakam Village & Post,
Chandragiri.

Whereas the plaintiffs has instituted a suit against you, you are here by summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer all such questions on the date 29-01-2024 at 10.30 am, in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defense. Take summons that in default of your appearance on the day above mentioned, the suit will be heard and determined in your absence.

M. RAVI KUMAR,
Advocate Tirupati.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: TIRUPATI
O.S. NO. 33 OF 2017

Puttur Murali Vasu @ Vasu .....Plaintiff
Vs
1. P. Kesavachari & 19 others ....Defendants

Summons to Defendant No.13

13. P.R. Niranjan,
S/o late P.R. Kesavachary,
residing at D.No.12-4-360,
Bandla Street, Tirupati.

Whereas the plaintiffs has instituted a suit against you, you are here by summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer all such questions on the date 29-01-2024 at 10.30 am, in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defense. Take summons that in default of your appearance on the day above mentioned, the suit will be heard and determined in your absence.

M. RAVI KUMAR,
Advocate Tirupati.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: TIRUPATI
O.S. NO. 33 OF 2017

Puttur Murali Vasu @ Vasu .....Plaintiff
Vs
1. P. Kesavachari & 19 others ....Defendants

Summons to Defendant No.15

15. Ammineni Baskar Naidu,
S/o Venkama Naidu,
residing at D.No.19-12-197,
Bairagipatteda, Tirupati.

Whereas the plaintiffs has instituted a suit against you, you are here by summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer all such questions on the date 29-01-2024 at 10.30 am, in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defense. Take summons that in default of your appearance on the day above mentioned, the suit will be heard and determined in your absence.

M. RAVI KUMAR,
Advocate Tirupati.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: TIRUPATI
O.S. NO. 33 OF 2017

Puttur Murali Vasu @ Vasu .....Plaintiff
Vs
1. P. Kesavachari & 19 others ....Defendants

Summons to Defendant No.18

18. S. Ramadevi,
W/o Papaiah Naidu,
residing at D.No.19-9-27/6,
Lakshmipuram, Tirupati.

Whereas the plaintiffs has instituted a suit against you, you are here by summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer all such questions on the date 29-01-2024 at 10.30 am, in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defense. Take summons that in default of your appearance on the day above mentioned, the suit will be heard and determined in your absence.

M. RAVI KUMAR,
Advocate Tirupati.

'సిద్ధార్థ' లో ఆండ్రాయిడ్‌పై వర్క్ షాప్

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: స్థానిక సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ డిపార్టుమెంట్ ఆఫ్ సిఎస్ఇ నిర్వహించిన ఆండ్రాయిడ్ యాప్ డిజైన్ విజయవంతమైందని ఇందులో భాగంగా మూడో సంవత్సరం చదువుతున్న సిఎస్ఈ, సిఎస్ఎం, సిఏడి, సిఎఐ, సిఐసి ,సిసిసి సిఎస్ఐటి విద్యార్థులు ఆప్ డిజైన్‌లోని ఎన్నో ముఖ్యమైన మెలకువలను ప్రముఖ కంపెనీలలో పని చేస్తున్న ప్రముఖుల వద్ద శిక్షణ పొందారు. ఇందులో భాగంగా కళాశాల అధినేత డాక్టర్ కొండూరు అశోక్ రాజు ఇలాంటి ఇన్నోవేటివ్ వర్క్ షాప్‌ల నిర్వహణకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. వర్క్ షాప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థినివిద్యార్థులకు ప్రత్యేక ప్రశంసా పత్రాలను కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి సుబ్బరాజు , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే చంద్రశేఖర్ రెడ్డి ద్వారా అందించారు. ఈ కార్యక్రమం ద్వారా నేటి సమాజానికి ఎంతో ఉపయోగకర మెలకువలను నేర్చుకున్నారు. తద్వారా విద్యార్థులు తమ సృజనాత్మక శక్తిని వెలికి తీసి నేటి సమాజానికి ఉపయోగపడే అప్లికేషన్స్ తయారు చేస్తూ తద్వారా మంచి వృత్తి

నైపుణ్యాలను పెంపొందించుకొని ఉద్యోగం పొందడానికి సహాయపడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఈ హెచ్‌ఓడి అండ్ ప్రొఫెసర్ డాక్టర్ బి గీతా వాణి , వర్క్ షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్మ్యార్ సురేష్, ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీల నుంచి వి వెంకటా చలపతి, సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ వై అనిల్, సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ విప్రో, కే ప్రసన్న, జూనియర్ ఆండ్రాయిడ్ డెవలపర్, వై బంగారు బాబు, ఆండ్రాయిడ్ డెవలపర్ పాల్గొన్నారు

'సైకిల్' ఎక్కనున్న 'సైకం'

బెంగుళూరులో చంద్రబాబు సమక్షంలో

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఎపి సివిల్ సప్లయర్స్ మాజీ ఛైర్మన్, బిజెపి నెల్లూరు జిల్లా నిర్వాహకులు సైకం జయచంద్రారెడ్డి త్వరలోనే సైకిల్ఎక్కనున్నారు. బెంగుళూరులో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలోనే మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడును సైకం జయచంద్రారెడ్డి కలవడం చర్చనీయాంశమయ్యింది. తన సొంత నియోజకవర్గంలోమంచి పట్టు, విజన్ ఉన్న నాయకునిగా సైకం గతంలో రాజకీయాల్లో చక్రం తిప్పారు. రాష్ట్ర భవిష్యత్ చంద్రాబునాయుడుతోనే సాధ్యమని సైకం స్పష్టం చేశారు. 2024లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు.

నారాయణస్వామి ఇల్లు ముట్టడి

వేతనాలు లే(క)ఖ...

వేదనతో ఈ లేఖ..!

- సిఎం ఇంటికి 'పోస్ట్'కార్డులు
- అంగన్‌వాడీల పోస్టుకార్డు ఉద్యమం

ప్రజాశక్తి - రేణిగుంట

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ చేస్తున్న సమ్మె గురువారానికి 17వ రోజుకు చేరుకుంది. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. ప్రతి ఒక్కరు పోస్టు కార్డుపై తమ డిమాండ్లను రాసి సిఎం ఇంటి అడ్రస్సుకు పోస్టు చేశారు. వేతనాల బాధను వేతనతో రాస్తున్నామని అంగన్‌వాడీలు పేర్కొన్నారు.

బిఎన్ కండ్రిగలో పోస్టుకార్డు ఉద్యమం

– తిరుపతిలో పాత మున్సిపల్‌కార్పొరేషన్ కార్యాలయం వద్ద పోస్టు కార్డులు రాశారు. తిరుపతి హెడ్‌పోస్టాఫీసు వద్ద 240 మంది అంగన్‌వాడీలు పోస్టు కార్డులను పోస్టు చేశారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తే తమ సమస్యలన్నీ పరిష్కరిస్తాన్న ఆశతో తాముఉంటే, తమ కళ్లల్లోకారం కొట్టి చర్చల్లో సైతం సానుకూలత చూపడం లేదన్నారు. అంగన్‌వాడీలు అరుణ, గీత, రాజేశ్వరి, ఎల్లమ్మ, గోమతి, సుజిత పాల్గొన్నారు.

– రేణిగుంటలో పోస్టుకార్డులతో పోస్టాఫీసు బాక్స్ వద్దకు ర్యాలీగా వెళ్లి పోస్టు చేశారు. గురువారం శిబిరం వద్ద రిలే నిరాహార దీక్ష నాలుగో రోజుకు చేరింది. సిఐటియు జిల్లా కార్యదర్శి గురవయ్య, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షురాలు సౌజన్య, బిల్డింగ్ వర్కర్స్ కార్యదర్శి కృష్ణ, రిటైర్ టీచర్ రామకృష్ణ మద్దతు తెలిపారు.

– శ్రీకాళహస్తిలో పోస్టుకార్డుల ద్వారా నిరసన తెలిపారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రానంత వరకూ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, రేవతి పాల్గొన్నారు.

– గూడూరు టౌన్‌లో అంగన్‌వాడీ అధ్యక్షురాలు ఇంద్రావతి,సిఐటియు నాయకులు బివి రమణయ్య, సురేష్ నాయకత్వం వహించారు.

– బిఎన్ కండ్రిగలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు కళ్లకు గంతలు కట్టుకుని నిరవధిక సమ్మెలో ఎంపిడిఒ కార్యాలయం ముందు పాల్గొన్నారు. ఉత్తరాలను పోస్టు చేశారు. రాష్ట్ర కమిటి మెంబర్ శోభ, ప్రాజెక్టు కార్యదర్శి కె.సుదర్శన పాల్గొన్నారు.

– నారాయణవనంలో ఎంఆర్‌ఒ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. జడ్‌పిటిసి కోనేటి సుమంత్‌కుమార్, ఎంపిపి దివాకర్‌రెడ్డిలకు వినతిపత్రం అందించారు.

– పుత్తూరు టౌన్‌లో తహశీల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్ష కొనసాగించారు. జీడీ నెల్లూరు నియోజకవర్గం డిప్యూటీ సిఎం నారాయణస్వామి ఇంటిని గురువారం ముట్టడించారు. అంగన్‌వాడీలను బెదిరించడం ఆపి, చేతనైతే అంగన్‌వాడీల జీతాలు పెంచుతూ జీవో ఇవ్వాలని డిమాండ్‌చేశారు. అనంతరం ఎస్ఐ గౌరీశంకర్‌కు వినతిపత్రం అందజేశారు.

– నాయుడుపేటలో సిఐటియు నాయకులు శివకవి ముకుంద, అంగన్‌వాడీ నాయకులు సంధ్య, కళావతి, మేరి, ప్రమీల, నాగమ్మ, మునిరత్నమ్మ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

– కోటలో ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సిఎం చిరునామాతో లెటర్లు రాసి మండల అధ్యక్షురాలు పద్మలీలమ్మ ఆధ్వర్యంలో పోస్టు చేశారు. ఈ కార్యక్రమంలో సుందరమ్మ, రాధ, సరోజినీ పాల్గొన్నారు.

– పిచ్చాటూరులో అంగన్‌వాడీల సమ్మెకు సత్యవేడు నియోజకవర్గ టిడిపి మాజీ ఎంఎల్ఎ హేమలత మద్దతు తెలిపారు. మాజీ ఎంఎంసి ఛైర్మన్ డి.ఇలంగోవన్‌రెడ్డి పాల్గొన్నారు.

పట్టాలను అందుకుంటున్న సొసైటీ నాయకులు

'సొంతిల్లు' సాకారం

- 3,518 మందికి పట్టాలు పంపిణీ
- మరో 6వేల మందికి త్వరలోనే..
- 'ఆ ఒక్కటే' ప్రతిపక్షాల అభ్యంతరం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం శాశ్వత ఉద్యోగులు తమకు ఇళ్లస్థలాలు కేటాయించాలి పోరాటం చేశారు.. టిటిడి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఐక్య కార్యాచరణ కమిటీ, టిటిడి మ్యూటువల్ ఎయిడెడ్ ఎంప్లాయిస్ తరపున 25 ఏళ్లుగా పోరాడారు. శ్రీవారికి వేసే హుండీ కానుకల నుండి టిటిడి ఎంప్లాయిస్‌కు ఎందుకు ఇళ్లస్థలాలు ఇవ్వాలంటూ పదేపదే బిజెపి అడ్డుపడింది. కోర్టుకెళ్లింది. అయితే శ్రీవారి దగ్గర పనిచేస్తున్న ఉద్యోగులకు ఇళ్లస్థలాలు ఇస్తే తప్పేమీ లేదని బిజెపికి వ్యతిరేకంగా తీర్పునిచ్చింది. అప్పటి ఈవో జవహార్‌రెడ్డి టిటిడి ఉద్యోగులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని బోర్డులో తీర్మానించారు. వైవి సుబ్బారెడ్డి హయాంలోనూ మరోసారి ప్రస్తావించారు. ప్రస్తుత టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వారి కల నెరవేరింది. 3,518 మందితో పాటు శాశ్వత ఉద్యోగులు మరో మూడువేల మందికి, రిటైర్ ఉద్యోగులు మరో మూడు వేల మందికి ఇవ్వాలని బోర్డు తీర్మానించింది. వేగంగా అడుగులేసింది. వడమాలపేట హయాంలో 82 కోట్లు కేటాయించి 300 ఎకరాలను టిటిడి కొనుగోలు చేసింది. స్థలాన్ని చదునుచేసి, డ్రైనేజీలన్నీ ఏర్పాటు చేసి అధికారికంగా మహతి ఆడిటోరియం వేదికగా టిటిడి ఛైర్మన్ భూమనకరుణాకర్‌రెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డి చేతుల మీదుగా 3,518 మందికి పట్టాలిచ్చారు. మరో 420 ఎకరాలను సేకరించి శాశ్వత ఉద్యోగులు మూడువేల మంది, రిటైర్డ్ ఉద్యోగులు మరో మూడు వేల మందికి జనవరి 15 సంక్రాంతిలోపు భూసేకరణ చేసి, ఇళ్లస్థలాలు ఇవ్వనున్నట్లు కంకణబద్ధులయ్యారు. అయితే టిటిడి శాశ్వత ఉద్యోగులకు ఇళ్లస్థలాలు ఇచ్చిన ప్రొసీడింగ్స్‌లో శ్రీవారి ఫొటో, లోగో తప్ప ఏదీ ఉండరాదనే నిబంధన ఉంది. అయితే వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూరకంగానే జగన్ ఫొటో పెట్టి టిటిడి ఎంప్లాయిస్‌కు ఇళ్లస్థలాలు ఇవ్వడం ఏంటి అంటూ జనసేన, బిజెపిలు ఆందోళనలు చేశాయి. ఈ సందర్భంగా పోలీసులు బలవంతంగా అరెస్టయ్యారు. నాయకులు కిరణ్‌రాయల్, భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, బిఆర్ఎస్ నాయకులు ఆర్కాట్ క్రిష్ణప్రసాద్‌లు వేర్వేరు ప్రకటనలో జగన్ ఫొటో వేయడాన్ని ఖండించారు. టిటిడి నిధులతో శాశ్వత ఉద్యోగాలిస్తే అందులో జగన్ ఫొటో ముద్రించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కరణ : హౌసింగ్ సొసైటీ

టీటీడీ ఉద్యోగులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఇంటి స్థలాల పంపిణీ 300 ఎకరాలలో 3,518 మందికి మహతి ఆడిటోరియంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి గారు, ఈవో ఎవి ధర్మారెడ్డి, టీటీడీ జెఇఒలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ కిషోర్‌ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఇళ్ల స్థలాలకు సంబంధించి టిటిడి ఎంప్లాయిస్ హౌసింగ్ సొసైటీ గత నాలుగు సంవత్సరాలుగా అనేక కష్టనష్టాలను ఎదుర్కొంది. కరోనా సమయంలో టిటిడి ఎంప్లాయిస్ హౌసింగ్‌సొసైటీ అనేక అష్టకష్టాలు పడి ఉద్యోగులందరినీ సభ్యులుగా చేర్చి సొసైటీ రిజిస్ట్రేషన్‌చేయించింది.ఉద్యోగుల సంక్షేమం కోసం ఎన్నో అవమానాలను సైతం తాము ఎదుర్కొన్నామని నేతలు పేర్కొన్నారు. ఇప్పటికి ఉద్యోగుల్లో పెన్షనర్లు లో ఇంటి స్థలం మొత్తం ఖరీదు రిజిస్ట్రేషన్, మౌలిక సదుపాయాలు అభివద్ధి చేసుకోవాలి. ఈ కషి కొనసాగించాలని టీటీడీ ఎంప్లాయిస్ హౌసింగ్ సొసైటీ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే మోడల్‌కాలనీగా అభివృద్ధి చేసుకోవాలని నిర్ణయించింది. టిటిడి ఉద్యోగులకు ఇళ్లస్థలాలు రావడం పట్ల సొసైటీ అధ్యక్షులు గంపల వెంకటరమణారెడ్డి, కార్యదర్శి గోల్కొండ వెంకటేశం, కోశాధికారి మెడికొండ ప్రసాదరావు, డైరెక్టర్లు ఎం.నాగార్జున, జె.భాస్కర్, రామచంద్ర, ఇంది తదితరులు హర్షం ప్రకటించారు.


వీసీ శ్రీకాంత్‌రెడ్డికి అభినందనల వెల్లువ

ఎస్వీయూ వీసీ శ్రీకాంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - క్యాంపస్ (ఎస్వీయూ)

రాయలసీమ సిగలో మరకతమణిలాంటి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సరికొత్త ఉపకులపతిగా నియమితులైన డా. వంగిమళ్ల శ్రీకాంత్ రెడ్డి గురువారం ఉదయం విసి చాంబర్లో 9.45 గంటలకు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇన్చార్జి ఉప కులపతి పదవీ బాధ్యతలు ప్రస్తుత విసికి అప్పజెప్పాల్సిన ప్రోటోకాల్ ఉంది. అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల ఆమె రాకపోవడంతో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య హుస్సేన్ ఇన్చార్జి విసి ఆచార్య సుందరవల్లి స్థానంలో డాక్టర్ వంగిమల్ల శ్రీకాంత్ రెడ్డికి నూతన ఉపకులపతిగా బాధ్యతలు అప్పగించారు. తొలుత విశ్వవిద్యాలయంలోని మహాత్మాగాంధీ, డా. బిఆర్ అంబేద్కర్ , నీలం సంజీవరెడ్డి , టంగుటూరి ప్రకాశం పంతులు , గోవిందరాజులు నాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్వీయూ మాజీ ఉపకులపతి ఆచార్య ప్రభాకరరావు ,శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ విసి ఆచార్య భారతి, రిజిస్ట్రార్ ఆచార్య రజనిలు ఎస్వీయూ వైస్ ఛాన్సలర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ పాలకమండలి సభ్యులు ఆచార్య భూమన సుగుణమ్మ, ఆచార్య పద్మనాభం, ఆచార్య సుమకిరణ్ ,డా. మంజుల, డా. నారాయణ బాబు, డా. సురేంద్రనాథ్ రెడ్డి, జ్యోతి, రిజిస్ట్రార్ మహమ్మద్ హుస్సేన్ , పరిశోధకులు డాక్టర్ జనార్ధన్‌రెడ్డి, డాక్టర్ సుందర్ రాజారెడ్డి, డాక్టర్ అజ్జుగుంటి సుదర్శన్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

విఆర్ఎలకు కనీస వేతనాలివ్వాలి : కలెక్టరేట్ ముట్టడి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

కనీస వేతనం ఇవ్వాలని, ఇఎస్ఐ, పిఎఫ్ ఇవ్వాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని గ్రామ పంచాయతీ కార్మికులు (విఆర్ఎ)లు కలెక్టరేట్‌ను ముట్టడించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, గ్రామ పంచాయతీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగభూషణం, రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బయ్య మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికులందరికీ సమస్యలు తీవ్రమయ్యాయన్నారు. ఏ ఒక్క కార్మికునికి జీతాలు పెంచకపోగా, హైకోర్టు, సుప్రీంకోర్టులు చెప్పిన తీర్పులను అమలు చేయడం లేదన్నారు. కనీస వేతనం ఇవ్వాలని, ఇఎస్ఐ, పిఎఫ్ ఇవ్వాలన్న హైకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్లౌజులు, మాస్కులు ఇవ్వాలని కోరారు. విఆర్ఎల అర్హత బట్టి రిక్రూట్‌మెంట్ చేయాలని, బిఎల్ఒ డ్యూటీలు రద్దు చేయాలని, పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, పి.మునిరాజా, పి.బుజ్జి పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని గురువారం ఉదయం కలెక్టరేట్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఏవోకు వినతిపత్రం ఇచ్చారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు, నగర ప్రధాన కార్యదర్శి పి.చిన్నా మాట్లాడుతూ 1996లో వెల్ఫేర్‌బోర్డును పోరాటాల ద్వారా సాధించుకన్నామని, 2009 నుంచి ఈ సంక్షేమ బోర్డు ఆంధ్రప్రదేశ్‌లో అమల్లోకి వచ్చిందన్నారు. అయితే వైసిపి ప్రభుత్వంలో నవరత్నాల పేరిట వెల్ఫేర్ బోర్డు నిధులను పక్కదారి మళ్లించారన్నారు. అరవై ఏళ్లు పైబడినవారికి సంక్షేమ బోర్డు నుంచి పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.సుందరం, గణేష్, వాసు పాల్గొన్నారు.

'జగనన్న స్థలాలు' చూపాలని ధర్నా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ 'జగనన్న ఇంటి పట్టాలు ఇచ్చారని, అయితే ఇంతవరకూ స్థలాలు చూపించలేదు' అని కలెక్టరేట్ వద్ద గురువారం బిటిఆర్ కాలనీకి చెందిన పట్టాదారులు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించారు. నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.వేణుగోపాల్ మాట్లాడుతూ బిటిఆర్ కాలనీలో 1850 పైచిలుకు లబ్దిదారులకు మూడున్నరేళ్ల క్రితం పట్టాలిచ్చారన్నారు. అయితే వీరికి శ్రీకాళహస్తి నియోజకవర్గం చిందేపల్లిలో పట్టాలిచ్చారని, దూర ప్రాంతమైనా వెళ్లడానికి సిద్ధమైనా, ఇంతవరకూ ఇళ్లు కట్టించి ఇవ్వకపోగా, స్థలాలను క్యాన్సిల్ చేసి, కోర్టులో కేసు ఉందని చెబుతున్నారన్నారు. తిరుమలనగర్ పంచాయతీ తుడా క్వార్టర్స్‌లోనే స్థలం కేటాయించి ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఎఒ జయరాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి మునిరత్నం, చల్లా వెంకటయ్య, పి.బుజ్జి, జి.లోకయ్య, హమీద్ పాల్గొన్నారు.

టీచర్ పోస్టులు భర్తీ చేయాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం వద్ద డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మానవహారం నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.నరేంద్ర, కె.సుమన్, డిఎస్ఐ సాధన కమిటీ కన్వీనర్ ప్రశాంత్, హరిప్రసాద్, సతీష్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మెగా డిఎస్‌సి ప్రకటిస్తామని చెప్పారని, పోస్టులు భర్తీ చేయకపోగా బైజూస్ లాంటి కంపెనీలతో ఒప్పందం చేసుకుని క్లాసులు నిర్వహించడం బాధాకరమన్నారు. ఈకార్యక్రమంలో శివకుమార్, సతీష్, రూప్‌కుమార్, ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు జగనన్న విద్యాదీవెన విడుదల

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

జగనన్న విద్యాదీవెన కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 29న భీమవరం నుండి ప్రారంభించనున్నారని కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్ నుండి ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, అధికారులు వర్చువల్ విధానంలో పాల్గొంటారన్నారు. జిల్లాలోని అర్హులైన 35,248 మంది విద్యార్థులకు జనవరి నుండి మార్చి వరకు గల ట్యూషన్ ఫీజు సుమారు రూ. 25.79 కోట్లను ముఖ్యమంత్రి కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా వారి తల్లులు, విద్యార్థుల ఉమ్మడి ఖాతాలకు జమ చేయనున్నారని తెలిపారు.

భవానీనగర్‌రోడ్డు పనులు వేగవంతం చేయాలి :కమిషనర్

తిరుపతి టౌన్ : టిటిడి పరిపాలనా భవనం పక్కన భవానీనగర్ వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కమిషనర్ హరిత ఆదేశించారు. గురువారం పనులను పరిశీలించారు. భవానీనగర్ గుండా రైల్వే కాలనీ వైపుగా 500 మీటర్ల పొడవతోకాలువను నూతనంగా నిర్మిస్తున్నామని, అనంతరం దానిపై స్లాబ్ వేసి రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కమిషనర్ వెంట మున్సిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, డిఇ విజయకుమార్‌రెడ్డి, కాంట్రాక్టర్ సహాన్ ఉన్నారు. అనంతరం నగరంలోని పద్మావతి కల్యాణ మండపం సమీపంలోని నారాయణపురం కూడలి వద్ద ఏర్పాటు చేసిన మత్స్యకారుడి విగ్రహం ఏర్పాటు పనులను పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద గతంలో అక్కడ నుండి తొలగించిన పూర్ణ కుంభం, ఎం.ఎస్.సుబ్బలక్ష్మి, తెలుగుతల్లి విగ్రహాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ పనులన్నీ రెండు మూడు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. కమిషనర్ వెంట డి. ఈ.మహేష్ ఉన్నారు.

1 నుంచి 'ఆపె' ఐసిఇ త్రీవీలర్ల ధరలు సవరణ

తిరుపతి టౌన్ : పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (పీవీపీఎల్), ఇటాలియన్ ఆటో దిగ్గజం పియాజియో గ్రూప్ యొక్క 100 శాతం అనుబంధ సంస్థ, భారతదేశంలోని ప్రముఖ చిన్న వాణిజ్య వాహనాల తయారీ సంస్థ, వారి ఆపె బ్రాండ్ 3-వీలర్ అంతర్గత దహన యంత్రాల (ఐ సి ఈ) వాహనాల ధరలను 1 జనవరి 2024 నుండి సవరించడానికి సిద్ధంగా ఉంది. డీజిల్, సిఎన్జి , ఎల్పిజి, పెట్రోల్ వేరియంట్లలో కార్గో, ప్యాసింజర్ ఆపై వాహనాలకు ప్రామాణిక ధర సవరణ వర్తిస్తుంది. భారతదేశం అంతటా ప్రస్తుత ఎక్స్-షోరూమ్లలో ధర పెరుగుదల ఐ ఎన్ ఆర్ 6000 వరకు ఉంటుందని అమిత్ సాగర్ తెలిపారు.

రామచంద్రాపురం ఎంఆర్‌ఒను సస్పెండ్‌చేయాలి

తిరుపతి టౌన్ : రామచంద్రాపురం ఎంఆర్‌ఒ వెంకటేశ్వర్లు ప్రజల పన్నుల ద్వారా జీతాలు తీసుకుంటూ, మతఛాందస్తులతో కలిసి ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తూ గుడులు కడుతున్నాడని, అతనిని వెంటనే సస్పెండ్‌చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్‌చేశారు. సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో అర్బన తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాచేశారు. జె.విశ్వనాథ్, కె.రాధాక్రిష్ణ, బండి చలపతి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్య పరిష్కరిస్తాం

కుప్పం బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి- గుడిపల్లి:

కుప్పం నియోజకవర్గంలో ఎమ్మెల్యే, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మూడు రోజుల పర్యటనలో భాగంగా గుడిపల్లి మండలంలో గురువారం భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ రాజ్యం పోవాలి.. ప్రజా ప్రభుత్వం రావాలని అంటే ప్రతిఒక్కరు సైనికులు లాగా తెలుగుదేశం పార్టీకి పనిచేయాలన్నారు. సంపద సృష్టించి ప్రజలకు సంక్షేమ పథకాలు మూడింతలు అందిస్తానని ఈ సైకో ప్రభుత్వం పది రూపాయలు సంక్షేమ అందించి నూరు రూపాయలు ప్రజల వద్ద దోచుకుంటుందని.. నూరు రోజులు ఆగితే మన ప్రభుత్వం వస్తుందని అన్నారు. కుప్పం నియోజకవర్గం ప్రశాంతతకు మారుపేరు అని, అలాంటి కుప్పం నియోజకవర్గంలో వైసిపి రౌడీ మూకల వలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ భూములను అక్రమంగా క్వారీలను దోచుకుంటున్నారని 'దోచుకో దాచుకో' అనే చందంగా ఈ ప్రభుత్వం తయారైందని అన్నారు. రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం ద్వారా ఇచ్చే డ్రిప్ ఇరిగేషన్, గ్రీన్ హౌస్‌లు గానీ సబ్సిడీ రూపంలో ఇంతవరకు అందించిందా అని ప్రశ్నించారు.

రోజురోజుకు రాష్ట్రంలో నిరుద్యోగ యువత పెరిగిపోయిందని ఉద్యోగాలు లేక పొరుగు రాష్ట్రాలకు వెళ్తున్నారని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో రౌడీ రాజ్యాన్ని కూకిటేళ్లతో అణిచివేస్తానని, ప్రభుత్వ ఉద్యోగులు ఏదో ఒక రూపంలో రోడ్డుల పైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వారి అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారని, ఇటీవల కాలంలో అంగన్వాడీ ఉద్యోగస్తులు తమ న్యాయమైన డిమాండ్ జీతాలు పెంచాలని వేడుకుంటుంటే వారిపై కూడా దాడులు చేసి తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే వారికి తప్పకుండా న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం సాయంత్రం 4గంటలకు జరగవలసి ఉండగా చంద్రబాబు ఐదు గంటలకు రావడంతో టిడిపి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీగా ఆయన కోసం వేచి ఉండి ఈసభను జయప్రదం చేశారు. దీంతో ఆయన వారందరికీ కతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు పులివర్తి నాని, మండల పార్టీ అధ్యక్షులు టిఎం.బాబు నాయుడు, కుప్పం నియోజకవర్గం ఆర్.చంద్రశేఖర్, జనసేన పార్టీ అధ్యక్షులు అమీర్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్రమణి, క్లస్టర్ ఇంచార్జ్ హేమంత్ గౌడ్, మాజీ జెడ్పిటిసి బయేటప్ప నాయుడు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ముఖ్య అనుచరుడు రవి (35) తన స్వగహంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పుల బాధతోనే రవి ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అయితే రవి ఆత్మహత్య శ్రీకాళహస్తిలో చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన రవి సుమారు దశాబ్ద కాలంగా బియ్యపు మధుసూదనరెడ్డికి ముఖ్య అనుచరునిగా ఉన్నాడు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బియ్యపు మధుసూదనరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడం, వైసీపీ అధికారంలోకి రావడంతో రవికి కాలం కలిసొచ్చింది. రవిని తిరుమలలో తన పీఆర్వోగా అవకాశం కల్పిస్తూ బియ్యపు మధుసూదనరెడ్డి నిర్ణయం తీసుకున్నారు. రవి సుమారు నాలుగేళ్ల పాటు తిరుమలలో పీఆర్వోగా పని చేశారు. తిరుమలలో పీఆర్వోగా పని చేసే సమయంలోనే శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని పానగల్ వద్ద భారతీ నగర్ లో విలాసవంతమైన ఇంటిని నిర్మించుకున్నాడు. రవికి భార్య, కుమారుడు ఉన్నారు. రవి భార్య శ్రీకాళహస్తిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో పని చేస్తోంది. రవి నూతనంగా నిర్మించిన ఇంటిలోకి ఇటీవలనే కాపురం మార్చాడు. ఇదిలా ఉండగా రవికి ఏ కారణంగానో తిరుమలలో పీఆర్వో బాధ్యతలు లేకుండా అధికార పార్టీ నేతలు చేశారు. ఆయన స్థానంలో వేరే వ్యక్తికి తిరుమల పీఆర్వో బాధ్యత ఇచ్చారు. దీంతో రవి ఆదాయ వనరులు కోల్పోయాడు. ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పులు భారంగా మారాయి. అధికార పార్టీ నేతలు కూడా సుమారు ఆరు మాసాలుగా అతనిని దూరంగా ఉంచారు. ఈ కారణాలతో రవి తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతూ వచ్చాడు. ఆ తరువాత ఏం జరిగిందో కానీ బుధవారం రాత్రి పొద్దు పోయాక తన సొంత ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన గురువారం ఉదయం వెలుగు చూసింది. రవి ఆత్మహత్యకు తగిన కారణాలు తెలియడం లేదు. ఈ ఘటనపై రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. కాగా ఆత్మహత్య సంఘటన విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పోస్టు మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. అదేవిధంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రవి మతిపై విచారణ జరపండి: బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ప్రైవేటు పీఏ రవి ఆత్మహత్యపై విచారణ జరపాలని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి డిమాండు చేశారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియాకు ఓ వీడియో విడుదల చేశారు. ఆత్మహత్య

చేసుకున్న రవి స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మసూదనరెడ్డికి పీఏగా ఉంటూ తిరుమలలో దర్శనాలు చేయించే వాడన్నారు. ఇటీవల ఆయనకు ఎమ్మెల్యే బియ్యపు మధుతో విభేదాలు వచ్చాయని సుధీర్ రెడ్డి ఆరోపించారు. రవిది హత్యా లేక ఆత్మహత్యా పోలీసులు తేల్చాలని డిమాండ్ చేశారు. రవికి ఎమ్మెల్యే మధుసూదనరెడ్డికి మధ్య జరిగిన వివాదంలో ఆయనది హత్య అయి ఉండవచ్చని సుధీర్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. పార్టీలకు సంబంధం లేకుండా రవికి న్యాయం చేయాలని సుధీర్ రెడ్డి డిమాండు చేశారు.

కౌటిల్యలో ఆలిండియా క్యాట్ టాపర్లు

ప్రజాశక్తి - తిరుపతి

ఎంఆర్‌పల్లి వద్ద ఉన్న కౌటిల్య ఇన్‌స్టిట్యూట్‌లో క్యాట్ ర్యాంకులు సాధించిన ఆలిండియా టాపర్లుగా నిలిచారని డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు. ఈ ఫలితాలు ఈనెల 21న విడుదల కాగా కౌటిల్యలో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకున్నారు. దాదాపు పది మంది విద్యార్థులు ఆలిండియా ర్యాంకులు సాధించారు.

వీరిలో సియాద్రి చక్రధర్ (ఐ.ఐ.టి.-తిరుపతి) కి ఆంధ్ర ప్రదేశ్ లో టాప్ స్కోర్ - 98 .93 పెర్సెన్టైల్ సాధించాడు. ఇతని తండ్రి ఎస్.వెంకట చలపతి, ఆర్.టి.సి లో కండక్టర్ గా పని చేస్తున్నారు. వీరితో పాటు ఎమ్.గౌరీ శంకర్ రెడ్డి (ఎస్.వి.అగ్రికల్చర్ కాలేజీ)కు 93.46 స్కోర్ ,కె. రిషి వర్ధన్ (ఆర్.సి.రెడ్డి

డిగ్రీ కాలేజీ) - 90.65 , కె. సాయి కిరణ్ రెడ్డి - 84 .87 (గాయత్రీ డిగ్రీ కాలేజీ), సి.భవ్య శ్రీ నిషిత-84 .50 (ఎస్.వి.సి.ఈ కాలేజీ), అగిరాల హేమ చంద్ర - 82 .29 (అన్నమాచార్య ఇంజనీరింగ్ కాలేజీ), సుమ లహరి (ఎస్.వి.అగ్రికల్చర్ కాలేజీ)- 80.25 , బి.జెనిస్ (పద్మావతి మహిళా యూనివర్సిటీ)- ఎన్.మ్యాట్ ఎగ్జామ్ లో 220 స్కోర్స్ సాధించారు. విద్యార్థులు, వారి తల్లితండ్రులు విజయానికి దోహదపడిన 'కౌటిల్య' ఫ్యాకల్టీకి కతజ్ఞతలు తెలియచేసారు. ఈ క్యాట్ పరీక్షను ఐ.ఐ.ఎమ్ (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్)- లక్నో చే నవంబర్ 26 , 2023 న దేశవ్యాప్తంగా 375 సెంటర్స్ లో నిర్వహించగా 2 ,88000 (రెండు లక్షల ఎనభై ఎనిమిది వేల) మంది విద్యార్థులు రాసారు. ఈ కాలేజీ లలో చదివిన వారికీ సాధారణంగా లక్ష నుండి కోటి రూపాయల వరకు కూడా వార్షిక వేతనాలు లభించే అవకాశం ఉంటుందని డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు.